క్లుప్తంగా

వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక


గెల్లి లక్ష్మీనర్సింహారావు, అధ్యక్షుడు


జూలూరు అశోక్, ప్రధాన కార్యదర్శి


తాఖ్ఖారి శ్రీనివాస్, కోశాధికారి

నేరేడుచర్ల : నేరేడుచర్ల వాసవీ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం పట్టణంలో వాసవీ క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గెల్లి లక్ష్మీనర్సింహారావు, ప్రధాన కార్యదర్శిగా జూలూరు అశోక్, కోశాధికారిగా తాఖ్ఖారి శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరినె అరుణకుమారి, జిల్లా వాసవీ క్లబ్ అధికారులు రాచకొండ శ్రీనివాస్‌రావు, కందిబండ వాసంతి, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, వనితా క్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మీప్రసన్న, గరినె జ్యోతి, శ్రీనివాస్‌రావు తదితరులు ఉన్నారు.

కాన్షీరామ్‌కు నివాళి


కాన్షీరామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

నేరేడుచర్ల : పట్టణంలో శుక్రవారం బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జయంతిని ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక సహృదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్, నాయకులు జిలకర రామస్వామి, కర్రి సతీష్‌రెడ్డి, కృష్ణవేణి, వెంకటేశ్వర్లు, నాగార్జున, ఉపేందర్, సతీష్, ప్రతాప్, సహృదయ ఆశ్రమ నిర్వాహకురాలు సావిత్రమ్మ ఉన్నారు.

స్వర్ణభారతీ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ రాము

కోదాడ : వేసవి కాలంలో ప్రజల దహార్తిని తీర్చేందుకు స్వర్ణభారతీ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ పట్టణ సీఐ రాము అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణ పరిధిలోని రంగా థియేటర్ సెంటర్‌లో స్వర్ణభారతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. చలివేంద్రాలను ఏర్పాటు చేయడానికి మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారతీ ట్రస్ట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

పోషణ పక్షోత్సవాలు

మేళ్లచెరువు : మేళ్లచెరువు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, పుట్టినరోజు నిర్వహించారు. చిన్నారుల తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొట్టె పద్మ సైదేశ్వరరావు, జెడ్పీటీసీ పద్మ, ఎంపీడీఓ అజహర్ అలీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రతిష్ఠాపనోత్సవాలు


హోమంలో పాల్గొన్న భక్తులు

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువులో గౌడ కులస్తుల కుల దైవం అయిన కంఠమహేశ్వరస్వామి సమేత సురమాంబ అమ్మవారి ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఆలయం వద్ద రుద్రపూజ, పుణ్యవచనము, హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. శనివారం స్వామివారి ప్రాణ ప్రతిష్ఠ, జలాభిషేకం ఉన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు ఆసరా పింఛన్ ఇవ్వాలి

మఠంపల్లి : 50 ఏళ్లు నిండిన వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం నెలకు రూ.5 వేల ఆసరా పింఛన్ ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. శుక్రవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. సీపీఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, చింతనిప్పు శ్రీనివాస్, వేముల నారాయణ ఉన్నారు.

పునఃప్రతిష్ఠకు రామాలయం సిద్ధం

- నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం
- రామ్మూర్తినగర్‌లో యాగశాల ఏర్పాటు
- 20న దేవతామూర్తుల ప్రతిష్ఠాపనోత్సవం



కోదాడలో సుందరంగా పునర్నిర్మించిన కోదండరామచంద్రస్వామి ఆలయం, ఇన్‌సెట్‌లో ప్రతిష్ఠించనున్న స్వామివార్ల విగ్రహాలు

కోదాడ : పట్టణంలోని శ్రీకోదండరామచంద్రస్వామి దేవాలయ పునః ప్రతిష్ఠాపనోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 16వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం 20వ తేదీన ఉదయం శ్రీవిష్ణు సపరివార దేవతా సహిత శ్రీకోదండరామచంద్రస్వామి, శ్రీశివ సపరివార దేవతా సహిత శ్రీఅన్నపూర్ణ సమేత బోళాలింగేశ్వరస్వామి, శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయాల పున ః ప్రతిష్ఠతో పాటు దేవతామూర్తులను ఆయా దేవాలయాల్లో ప్రతిష్ఠంచనున్నారు. కాగా, శుక్రవారం సాయంత్రం యాగశాల నుంచి కోదాడ పట్టణంలోని ప్రధాన వీధుల్లో దేవతామూర్తుల శోభాయాత్ర నిర్వహించారు.


రామ్మూర్తినగర్‌లో ఏర్పాటు చేసిన యాగశాల

20న దేవతామూర్తుల ప్రాణప్రతిష్ఠ..

శనివారం ఉదయం 8 :30 గంటలకు స్వామివార్ల విగ్రహాలను బాలాలయం నుంచి బొడ్రాయి వరకు తీసుకెళ్లి అక్కడ పూజలు చేస్తారు. అనంతరం యాగశాల వరకు శోభాయాత్ర నిర్వహిస్తారు. ఆదివారం మహిళలు జల బిందెలతో ప్రదర్శనగా వచ్చి దేవతామూర్తులకు జలాభిషేకం చేస్తారు. సోమవారం మూలవిరాట్ దేవతామూర్తుల ఊరేగింపు ఉంటుంది. మంగళవారం ఉదయం 6 గంటలకు ప్రభాత బలిదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం దేవతామూర్తులకు పుష్పాభిషేకం నిర్వహిస్తారు. చివరి రోజైన 20వ తేదీన బుధవారం ఉదయం 10: 02 గంటలకు ఆలయంలో దేవతామూర్తుల ప్రాణప్రతిష్ఠ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

భక్తులకు అన్నదానం..

రామాలయ పునః ప్రతిష్ఠ సందర్భంగా 20వ తేదీన ఉదయం దేవతామూర్తుల ప్రాణప్రతిష్ఠ అనంతరం పట్టణంలో 75 వేల మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని గుడుగుండ్ల అప్పయ్య ఫంక్షన్ హాల్, బాలుర పాఠశాల, టీటీడీ కల్యాణ మండపం, శ్రీమన్నారాయణ కాలనీ, కాశీనాథం కల్యాణ మండపం, యాగశాల ప్రదేశమైన రామ్మూర్తినగర్‌లలో అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు అన్నదాన కమిటీ నిర్వాహకుడు పైయిడిమర్రి నారాయణరావు తెలిపారు.


దేవతామూర్తుల శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు


శోభాయాత్రలో కళాకారుల ప్రదర్శన

ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం

కోదాడ : సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన మున్నూరుకాపు సంఘ ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య, చింతలపాటి శ్రీనివాసరావు, సన్నీరు మురళి, ఎలగందుల నరసయ్య, చింతలపాటి శేఖర్, వెంకట్రావ్, కంబాల ప్రసాద్, సైదులు, భీమిశెట్టి వెంకన్న, వేనేపల్లి వీరబాబు, కందికొండ వీరబాబు, కాసర్ల శ్రీను, హనుమంతరావు, నామా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఉత్తమ్, పద్మావతి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు


పైప్‌లైన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మునగాల : మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో తాగు నీటి సమస్య పరిష్కారానికి పైప్‌లైన్ ఏర్పాటు కోసం శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో అదనంగా ఓ బోరు, పైపులైన్ నిర్మాణానికి మంత్రి ఉత్తమ్, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.మూడు లక్షల నిధులు మంజూరు అయ్యాయని, ఆ నిధులతో పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి కీత రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు బిట్టు వెంకటేశ్వర్లు, దొంగరి సత్యం, కోడి నర్సయ్య, మైలారిశెట్టి రాంబాబు, సుధాకర్, మైలారిశెట్టి కృష్ణ, గోపతి అజయ్‌బాబు, వెంకటేశ్, జెట్టి లక్ష్మయ్య పాల్గొన్నారు.

కోదాడలో కేంద్ర బలగాల కవాతు


కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు, పోలీసులు

కోదాడ: త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శాంతిభద్రతలపై ప్రజలకు నమ్మకం కలిగించడానికి శుక్రవారం కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు కలిసి కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై కవాతు నిర్వహించారు. ఖమ్మం క్రాస్ రోడ్డునుంచి రంగా థియేటర్ మీదుగా సూర్యాపేట రోడ్డులోని శ్రీనివాస థియేటర్ వరకు ఎన్నికల్లో కవాతు సాగింది. తమ ఓటు హక్కును ఓటర్లు నిర్భయంగా వినియోగించుకోవచ్చని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ పోలీసులు, కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

ఇరుకు రోడ్డులో ప్రయాణికుల ఇబ్బందులు


బరాఖత్‌గూడెంలో ఇరుకుగా ఉన్న రోడ్డుపై వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు


ఇరుకు రోడ్డులో నిలిచిన వాహనాలు

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామం వద్ద గత జాతీయ రహదారి నుంచి చిలుకూరు మండలం పోలేనిగూడెం, బేతవోలు మీదుగా గరిడేపల్లి మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి ఇరుకుగా మారింది. ఈ రోడ్డు మీదుగా నిత్యం వందలాది మంది ప్రజలు ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలలో ప్రయాణిస్తుంటారు. ప్రస్తుతం ఈ రోడ్డు ఇరుకుగా ఉండడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా బరాఖత్‌గూడెం గ్రామంలో రోడ్డు మరీ ఇరుకుగా ఉంది. దీంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే నరకయాతన పడాల్సి వస్తుందని ప్రయాణికులు అంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయ సీజన్‌లో ట్రాక్టర్లు రాకపోకలు సాగిస్తుండడంతో ఈ రహదారి మీదుగా ప్రయాణం చేయాలంటే ఇబ్బందిగా ఉంటుందని చెబుతున్నారు. కావున రెండు మండలాలను కలిపే ఈ రహదారిని విస్తరించాలని మునగాల, చిలుకూరు, గరిడేపల్లి మండలాల ప్రజలు కోరుతున్నారు.

కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం కమ్మ సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు, కోదాడ నియోజకవర్గ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు డా.వేమూరి సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్పొరేషన్‌తో కమ్మ కులంలోని సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు విద్య, వైద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.

ఘనంగా సహస్రనామ కుంకుమార్చనలు


గోమాతకు పూజలు చేస్తున్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో సహస్రనామ కుంకుమార్చనను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, ఆంజనేయస్వామికి పంచామృతాలతో అభిషేకం, మంగళాశాసనం, గోమాతకు పూజలు చేశారు. అనంతరం శ్రీగోదా వేణుగోపాల భజన బృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, మనోహరాచార్యులు, కిరణ్‌గౌడ్, గోవిందరెడ్డి, గోపాలం భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విద్యుత్ వెలుగులు నింపడమే లక్ష్యం


బూరుగడ్డలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

హుజూర్‌నగర్‌రూరల్ : మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో విద్యుత్ వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో మండల విద్యుత్ శాఖ ఏఈ రాంప్రసాద్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు యరగాని భిక్షం, నాగయ్య, యరగాని నర్సింహారావు, వీరబాబు, సైదులు, గోవింద్, నర్సింహారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

మఠంపల్లి : వేసవిలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీఓ ఎం.జానకిరాములు కోరారు. శుక్రవారం మండలంలోని బక్కమంతులగూడెం, చౌటపల్లి, మఠంపల్లి, తదితర గ్రామ పంచాయతీల పరిధిలో డ్రైడేలో భాగంగా పంచాయతీ ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీరు పోశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు మట్టయ్య, మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులకు రూ.3.82 కోట్ల చెల్లింపు

- అడిషనల్ డీఆర్‌డీఓ బి.శిరీష


జాతీయ ఉపాధి హామీ పనులపై ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్న అధికారులు

నేరేడుచర్ల : మండలంలో 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31 వరకు చేపట్టిన 14వ విడత జాతీయ ఉపాధి హామీ పనులకు 3 కోట్ల 82 లక్షల 24 వేల 418 రూపాయలు చెల్లించినట్లు అడిషనల్ డీఆర్‌డీఓ బి.శిరీష తెలిపారు. మండలంలో చేపట్టిన మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులపై శుక్రవారం నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో గత ఆర్థిక సంవత్సరంలో 435 పనులు చేపట్టినట్లు తెలిపారు. వేతనాల రూపంలో 3 కోట్ల 15 లక్షల 53 వేల 53 రూపాయలు చెల్లించగా సామగ్రి నిమిత్తం 66 లక్షల 71 వేల 365 రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. 11 మంది సామాజిక తనిఖీ బృందం ఆయా గ్రామాల్లో ఉపాధి పనులపై తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించినట్లు తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, ఏపీఎం శేఖర్, ఎంపీఓ విజయకుమారి, ఎస్ఆర్‌పీ కొండల్, సామాజిక తనిఖీ అధికారులు ఆశారాణి, లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే ధ్యేయం


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ అర్చన

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ధ్యేయమని మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వివిధ వార్డులలో పలు అభివృద్ధి పనులకు స్థానిక కౌన్సిలర్లతో కలిసి వారు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆశీస్సులతో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కె.శ్రీను, జె.శంబయ్య, వి.నాగేశ్వరరావు, మంగమ్మ, రాంగోపి, వరలక్ష్మి, సౌజన్య, ధనమ్మ, ఫణికుమారి, సరిత, రాజానాయక్, త్రివేణి, కేఎల్‌ఎన్ రావు, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, ఉపేంద్ర, మంజుల, పద్మ, గాయత్రి, సతీష్, భవాని, గురవయ్య, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారి కోసం ఎదురుచూపు


పంచాయతీ కార్యాలయం వద్ద ఎన్నికల అధికారి కోసం ఎదురుచూస్తున్న మత్స్య సొసైటీ సభ్యులు

చిలుకూరు : మండలంలోని నారాయణపురంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో భాగంగా నామినేషన్లు వేసేందుకు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సభ్యులు ఎన్నికల అధికారి కోసం ఎదురుచూశారు. కానీ ఎన్నికల అధికారి అంజయ్య రాలేదు. అయితే మత్స్య సొసైటీలో సభ్యులుగా ఉన్న తమను తొలగించారని పలువురు ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడంతోనే అధికారి రాలేదని అంటున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారమే సభ్యులు ఉన్నారని, ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని మరోవర్గం సభ్యులు కోరుతున్నారు. కాగా, ఈ విషయంపై గ్రామంలో రెండు రోజులుగా వివాదం జరుగుతోంది. ఈ విషయంపై ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఎన్నికల నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం


నడిగూడెం : విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న ఎస్ఐ అజయ్‌కుమార్


హుజూర్‌నగర్ : విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేస్తున్న ఎస్‌టీఓ సావిత్రి

నడిగూడెం : విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని స్థానిక ఎస్ఐ జి.అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం నడిగూడెంలోని బాలుర ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు బృందావనపురం గ్రామానికి చెందిన దాత కంభంపాటి గోవిందరావు సహకారంతో పరీక్ష సామగ్రి పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం దాత తండ్రి సత్యనారాయణను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మైనం శోభన్‌బాబు, కంభంపాటి నాగేశ్వరరావు, బాణాల నాగరాజు, వేపూరి సుధీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి

మేళ్లచెరువు : విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని సాధించాలని ఎంఎస్ విద్యా సంస్థల సీఈఓ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం రేవూరు, మేళ్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10 తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారపరెడ్డి, వెంకటేశ్వర్లు, గురుస్వామి, జానకీరామ్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి


హుజూర్‌నగర్ : పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న జన చైతన్య ట్రస్ట్ సభ్యులు

హుజూర్‌నగర్ : విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సబ్ ట్రెజరీ అధికారిణి సావిత్రి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆమె హాల్‌టికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయవాణీదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మాతంగి ప్రభాకర్‌రావు, శ్రీదేవి, ప్రసాద్, విజయలక్ష్మి, దీనారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

హుజూర్‌నగర్ : పట్టణంలోని క్యాంపు హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి (ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు) పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.శ్రీనివాసరెడ్డి, ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రవీందర్, ట్రస్ట్ చైర్మన్ పి.వంశీ, సభ్యులు సాయి, శివశంకర్, కాశీ విశ్వనాథ్, రాజేష్, గంజి శివ, రాంబాబు, దగ్గుపాటి రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలాజీ కుటుంబానికి నాయకుల పరామర్శ

మోతె : మండలంలోని గోల్‌తండాకు చెందిన భూక్య బాలాజీ బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజీ కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, నాయకులు ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ప్రభుత్వం


కాశిగూడెంలో ప్రభుత్వ పాఠశాలలో వంట గది నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సంతోష్‌రెడ్డి

మోతె : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లాల్‌తండాలో ఎమ్మెల్యే పద్మావతి మంజూరు చేసిన నిధులతో చేపట్టిన తాగునీటి పైపులైన్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కాశిగూడెం గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలలో వంట గది నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ అన్నమ్మకు నివాళి

మఠంపల్లి : మండలంలోని చెన్నాయిపాలెంకు చెందిన అంగన్‌వాడీ టీచర్ గుర్రం అన్నమ్మ అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. శుక్రవారం సీఐటీయూ అనుబంధ సంఘానికి చెందిన అంగన్‌వాడీ టీచర్లు అన్నమ్మ మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నమ్మ కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్‌రసమియా, మండల అధ్యక్షురాలు నీలాబాయి, గౌరవ అధ్యక్షురాలు లింగమ్మ, మంజుల, సంతోష్‌కుమారి, సుధారాణి, నాగమణి, ఉషారాణి, ధనలక్ష్మి, నాగలక్ష్మి, కుమారి, కమల, కవిత, సరోజిని, పద్మావతి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ వంటకాలు, చిరుధాన్యాలపై అవగాహన

గరిడేపల్లి : అంగన్‌వాడీ కేంద్రాలలో మార్చి 9 నుంచి 23 వరకు పోషణ పక్షోత్సవాలు నిర్వహించనున్నట్లు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మల్లేశ్వరి అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో గల అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా సంప్రదాయ వంటకాలు, చిరుధాన్యాలపై గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపయ్య, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, హాసిని, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.